4 లో

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

- నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు
- పలుచోట్ల స్వీట్లు, పండ్లు పంపిణీ

www.aksharadarbar.com

మంగళవారం 20, ఆగస్టు 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ సంచిక : 167 సంపుటి :02 పేజీలు : 04 వెల : 05

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో అధ్యయనం కోసం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి మంగళవారం భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో పర్యటించారు. ఉదయం నేరుగా భూపాలపల్లి జిల్లాకు చేరుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణతో కలిసి రేగొండ మండలం కొడవటం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.12.15 కోట్లతో చేపట్టనున్న కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భక్తుల పాలిట కొంగు బంగారమైన లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తుల కోసం సౌకర్యాలను మెరుగు పరుస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా చెప్పారు. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం సదుపాయా లు కల్పిస్తామని, ఇందుకోసం ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను మంత్రి జూపల్లి ఆదేశించారు.

— అక్షర దర్బార్: రేగొండ/ ములుగు

పర్యాటక అభివృద్ధికి అడుగులు..

- భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో పర్యటించిన మంత్రులు జూపల్లి, సీతక్క
- కొడవటంచలో ఆలయ అభివృద్ధి పనులకు జూపల్లి శంకుస్థాపన
- పర్యాటకులను ఆకర్షించేలా పాండవుల గుట్టను తీర్చిదిద్దుతామన్న మంత్రి
- మైలారం సున్నపు గుహలను పరిశీలించిన జూపల్లి
- గణపసముద్రం, రామప్ప, లక్నవరం సరస్సుల సందర్శన
- మేడారం, తాడ్వాయిలో పర్యాటకశాఖ కల్పిస్తున్న సౌకర్యాల పరిశీలన
- మంత్రుల పర్యటనలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు

2 లో

సేవే మార్గంగా దూసుకుపోతున్న బాధావత్ పవన్

- అనతి కాలంలోనే ప్రజాధరణ పొందుతున్న ప్రజానేత
- ఆపదలో అన్నా.. అంటే నేనున్నా.. అంటూ ముందడుగు..
- సేవకుడే నాయకుడు కావాలంటున్న ప్రజలు

3 లో

2 లో

వసూళ్ల ముఠాలోని ముగ్గురి అరెస్ట్

మెడికల్ కళాశాలలో ఉద్యోగాల కోసం వసూళ్లపై ముందుగానే 'అక్షరదర్బార్' కథనం

2020 ఆగస్టు 26

- ఎల్ఆర్ఎస్ కోసం ఆన్ లైన్ చేసుకున్న దరఖాస్తులకు కట్ ఆఫ్ డేట్
- అక్రమ లేఅవుట్ లకు ఎటువంటి నిర్మాణ అనుమతులు ఇవ్వబడవు
- జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- క్షేత్ర స్థాయి పరిశీలనకు 12 ప్రత్యేక బృందాలు
- టౌన్ ప్లానింగ్ అధికారులతో మేయర్ సమావేశం

ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్) అవకాశాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి కోరారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 26 ఆగస్టు 2020 తేదీలోగా రిజిస్టర్ అయి ఎల్ఆర్ఎస్ కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికే ఈ పథకం వర్తిస్తుందని, కట్ ఆఫ్ డేట్ 26 ఆగస్టు 2020 తర్వాత జరిగే అనధికార లేఅవుట్ లకు, ప్లాట్ లకు ఎలాంటి నిర్మాణ అనుమతులు జారీ చేయబడవని అన్నారు.

— అక్షర దర్బార్, వరంగల్

2 లో

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



పర్యాటక అభివృద్ధికి అడుగులు..

- భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో పర్యటించిన మంత్రులు జూపల్లి, సీతక్క
- కొడవటంచలో ఆలయ అభివృద్ధి పనులకు జూపల్లి శంకుస్థాపన
- పర్యాటకులను ఆకర్షించేలా పాండవుల గుట్టను తీర్చిదిద్దుతామన్న మంత్రి
- మైలారం నున్నపు గుహలను పరిశీలించిన జూపల్లి
- గణపసముద్రం, రామప్ప, లక్నవరం సరస్సుల సందర్శన
- మేడారం, తాడ్వాయిలో పర్యాటకశాఖ కల్పిస్తున్న సౌకర్యాల పరిశీలన
- మంత్రుల పర్యటనలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు

అక్షర దర్బార్: రేగొండ/ ములుగు: ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో అధ్యయనం కోసం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి మంగళవారం భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో పర్యటించారు. ఉదయం నేరుగా భూపాలపల్లి జిల్లాకు చేరుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణతో కలిసి రేగొండ మండలం కొడవటం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.12.15 కోట్లతో చేపట్టనున్న కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భక్తుల పాలిట కొంగు బంగారమైన లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తుల కోసం సౌకర్యాలను మెరుగు పరుస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా చెప్పారు. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం సదుపాయా లు కల్పిస్తామని, ఇందుకోసం ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను మంత్రి జూపల్లి ఆదేశించారు.

- రోప్ వే, ట్రెక్కింగ్, క్యాంటీన్

మంత్రి జూపల్లి కృష్ణారావు మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, ఎంపీ కడియం కావ్యతో కలిసి రేగొండ మండలంలోని పాండవుల గుట్టను సందర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు, పురాతన కట్టడాలు, దేవాలయాలు, జలాశయాలు, అడవులు అధికంగా ఉన్నట్లు పేర్కొన్నారు. పాండవుల గుట్టకు ఎంతో ప్రాశస్త్యం ఉందని, పాండవులు ఇక్కడ వనవాసం చేసిన ఆనవాళ్ళు ఉన్నట్లు తెలిపారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం వల్ల ఈ ప్రాంత యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. గొప్ప చారిత్రక ప్రదేశమని, ఈ గుట్టలో ఆనాటి కాలపు పెయింటింగ్స్ ఇప్పటికీ చెక్కుచెదరలేదని ఆయన తెలిపారు. పాండవుల గుట్టను రాష్ట్ర, దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించే విధంగా తయారు చేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. రోప్ వే, ట్రెక్కింగ్, పర్యాటకులు ఇక్కడ బస చేసేందుకు ఆహారం సౌకర్యాల కల్పనకు పర్యాటక శాఖ ద్వారా క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ ఆర్ అండ్ బీ శాఖల మంత్రుల ద్వారా రహదారి కనెక్టివిటీ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. టూరిజం అభివృద్ధికి కేంద్రంగా ఈ ప్రాంతం నిలవాలని ఆయన సూచించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే విషయంలో మొదటి ప్రాధాన్యతగా పాండవుల గుట్టను చేపడతామని అన్నారు.

- నున్నపు గుహల పరిశీలన

మంత్రి జూపల్లి కృష్ణారావు గణపురం మండలంలోని మైలారం గ్రామం వద్ద పర్యాటకశాఖ ఏర్పాటుచేసిన నున్నపు గుహల ఛాయా చిత్రాలను పరిశీలించారు. ఆ తర్వాత సమీపంలోని గణపురం మండల కేంద్రంలో గల గణపసముద్రం చెరువు కట్టపైకి చేరుకుని ఈ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి ఇవ్వాలని సంబంధిత అధికారులను మంత్రి జూపల్లి ఆదేశించారు. గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ళకు చేరుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు స్వామి వారిని దర్శించుకున్నారు. ఇక్కడి నుంచి మంత్రి సీతక్కతో కలిసి జూపల్లి కృష్ణారావు ములుగు జిల్లాకు చేరుకున్నారు.

- ములుగు జిల్లాలో...

ములుగు జిల్లాలో మంత్రులు జూపల్లి, సీతక్క మొదట వెంకటాపురం మండలంలోని రామప్ప ఆలయాన్ని సందర్శించారు. తర్వాత గోవిందరావుపేట మండలంలోని లక్నవరం చెరువును సందర్శించి పర్యాటక ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం తాడ్వాయి మండలం మేడారం సందర్శించారు. ఆరాధ్య దైవాలైన సమ్మక్క సారలమ్మను దర్శించుకున్నారు. ఇక్కడ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. చివరగా తాడ్వాయి మండల కేంద్రంలో పర్యాటకుల కోసం చేస్తున్న వసతులను మంత్రులు పరిశీలించారు.

వసూళ్ల ముఠాలోని ముగ్గురి అరెస్ట్

- ఓ మహిళా నిందితురాలు పరార్
- ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బు వసూలు చేసి మోసం చేసిన ముఠా
- వివరాలు వెల్లడించిన నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్
- మెడికల్ కళాశాలలో ఉద్యోగాల కోసం వసూళ్లపై ముందుగానే 'అక్షరదర్బార్' కథనం

అక్షర దర్బార్, నర్సంపేట: ఔట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తామని యువత నుంచి డబ్బు వసూలు చేసి మోసం చేసిన ముఠాను నర్సంపేట పోలీసులు అరెస్టు చేశారు. ముఠాలోని ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని, ఓ మహిళ పరార్ లో ఉన్నట్లు నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ వెల్లడించారు. నర్సంపేటలో త్వరలో ప్రారంభం కానున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ద్వారా 180 మంది ఉద్యోగుల నియామకానికి ఇటీవల ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఔట్ సోర్సింగ్ ద్వారా నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నవోదయ ఏజెన్సీ నిర్వాహకులు యువత నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో 'నవోదయ గోల్ మాల్!' శీర్షికన ఈనెల 10న 'అక్షర దర్బార్'లో కథనం ప్రచురిత మైన విషయం తెలిసిందే. ఔట్ సోర్సింగ్ ద్వారా నర్సంపేట మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు ఈ కథనం ద్వారా 'అక్షర దర్బార్' ముందుగానే వెలుగులోకి తెచ్చింది. దీంతో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు వసూళ్లపై ఆరా తీశారు. వాస్తవమేనని తేలడంతో ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. ఔట్ సోర్సింగ్ ద్వారా నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉద్యోగ నియామక బాధ్యతల నుంచి నవోదయ ఏజెన్సీని తప్పించారు. ఆ తర్వాత పోలీసులు నవోదయ ఏజెన్సీ పేరుతో జరిగిన వసూళ్ల వ్యవహారంపై దృష్టి సారించి దర్యాప్తు జరిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ వెల్లడించారు. ఒక మహిళా నిందితురాలు పరార్ లో ఉన్నట్లు ఆయన తెలిపారు. అరెస్ట్ అయిన నిందితుల నుంచి రూ.7.35 లక్షల నగదు, మూడు సెల్ ఫోన్లు, టాటా విస్టా కారు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మంగళవారం మీడియాకు చెప్పారు. స్థానిక పోలీస్ అధికారులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

2020 ఆగస్టు 26

- ఎల్ఆర్ఎస్ కోసం ఆన్ లైన్ లో చేసుకున్న దరఖాస్తులకు కట్ ఆఫ్ డేట్
- అక్రమ లేఅవుట్ లకు ఎటువంటి నిర్మాణ అనుమతులు ఇవ్వబడవు
- జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- క్షేత్ర స్థాయి పరిశీలనకు 12 ప్రత్యేక బృందాలు
- టౌన్ ప్లానింగ్ అధికారులతో మేయర్ సమావేశం

అక్షర దర్బార్, వరంగల్: ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్) అవకాశాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి కోరారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 26 ఆగస్టు 2020 తేదీలోగా రిజిస్టర్ అయి ఎల్ఆర్ఎస్ కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికే ఈ పథకం వర్తిస్తుందని, కట్ ఆఫ్ డేట్ 26 ఆగస్టు 2020 తర్వాత జరిగే అనధికార లేఅవుట్ లకు, ప్లాట్ లకు ఎలాంటి నిర్మాణ అనుమతులు జారీ చేయబడవని అన్నారు. ఈ విషయాన్ని నగర వాసులు గమనించాలని మేయర్ అన్నారు. 26.8.2020 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకొని ఎల్ఆర్ఎస్ ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొన్న డాకుమెంట్స్ దరఖాస్తుల స్క్రుటినీ ప్రక్రియ జరుగుతున్నదని, అసంపూర్తిగా దరఖాస్తు చేసుకొన్నవారు సంబంధిత ధ్రువ పత్రాలు, లింక్ డాకుమెంట్స్ పూర్తి స్థాయిలో సమర్పించుటకు అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో 85 వేలకుపైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి, క్షేత్ర స్థాయిలో పరిశీలనకు 12 బృందాలను ఏర్పాటు చేసి బృందానికి ముగ్గురు చొప్పున నియమించడం జరిగిందని తెలిపారు.

- హెల్ప్ డెస్క్

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ భూములకు నష్టం కలిగి వద్దని, నీటి వనరులు, కాలువలు, చెరువుల ఆక్రమణలకు జరగకుండా చూడాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అనుమానాల నివృత్తి కోసం బల్దియా ప్రధాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిపి రవీందర్ రెడేకర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, లీగల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, ఖలీలుద్దీన్, ఇంచార్జి ఏసీపీలు ఈశ్వర్, రజిత, టిపిఎస్ లు, తదితరులు పాల్గొన్నారు

సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న బధావత్ పవన్

సేవే మార్గంగా దూసుకుపోతున్న
బాధావత్ పవన్

- అనతి కాలంలోనే ప్రజాధరణ పొందుతున్న ప్రజానేత
- ఆపదలో అన్నా.. అంటే నేనున్నా.. అంటూ ముందడుగు..
- సేవకుడే నాయకుడు కావాలంటున్న ప్రజలు

అక్షర దర్బార్, కేసముద్రం : ప్రతి మనిషికి తనకు ఉన్నదాంట్లో తోటి వారికి ఎంతోకొంత సహాయం చేయాలని ఉండే వ్యక్తులు అరుదు.కానీ నేటి సమాజంలో పక్కవానిది కూడా నాకే కావాలి... ఎవరికి నేను ఎందుకు సహాయం చేయాలి... నాకేం వస్తుంది అనే ధోరణిలో ప్రస్తుత సమాజం పయనిస్తుంది. అలాంటి ప్రయాణం ఎప్పటికీ మంచిది కాదని మనకు ఉన్నదాంట్లో మన పక్కన వారికి సహాయం చేయాలని ఆలోచనతో దాతృత్వం మించిన ఆస్తి ఏది రాదని ఇటీవల కాలంలో సబ్ స్టేషన్ తండాకు చెందిన బాదావత్ పవన్ నిరూపిస్తున్నారు. ఆపదలో ఎవరైనా ఉన్నారని తెలిస్తే చాలు రెప్పపాటు కాలంలో అక్కడికి చేరుకుని ఎన్నో నిరుపేద కుటుంబా లకు తనదైన శైలిలో సహాయాన్ని అందిస్తున్నారు.తన గ్రామంలో పేదవారు ఆకలితో అలమటించకూడదని ఎవరు ఏ కష్టంలో ఉన్న కాకితో కబురు పెడితే మీకు అండగా నేనున్న అద్వైర్య పడకంటూ భరోసా కల్పిస్తు న్నారు. తమ తండాలో ఆర్థిక స్థితి దీనంగా ఉన్న వారిని గుర్తించి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇటీవల కాలంలో నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అంద జేయడం,నిరుపేద మహిళల పెళ్లిళ్లకు తోడ్పాటునందిం చడం ఇలా ఒకటా రెండా ఆ తండాలో అనేక సహాయా లను అందిస్తున్నాడు. రాజకీయాలలో ప్రముఖ భూమిక పోషిస్తూనే రాజకీయాలకు అతీతంగా సేవ మార్గాన్ని ఎంచుకుంటూనే తనదైన మార్గంలో పయనిస్తున్నారు. మండల జిల్లా ప్రజలు ఆయన సేవను చూసి కొత్త తరం నాయకత్వానికి ఇవే మార్గదర్శకాలని బాహటంగానే చెప్పుకుంటున్నారు. సేవా దృక్పథం కలిగిన సేవకుడు నాయకుడైతే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి సహాయం చేయడం అనే లక్ష్యంతో బాదావత్ పవన్ దూసుకుపోతున్నారు. ఏది ఏమైనా సేవా మార్గంలో పవన్ మరింత ఉన్నత ఆశయంతో ముందుకు సాగాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

ఘనంగా తీజ్ వేడుకలు

అక్షర దర్బార్,తొర్రూరు : గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ వేడుకలను మండలంలోని వెలికట్ట శివారు ఈదులకుంట తండాలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహిం చారు. యువతులు తమకు మంచి వరుడు కావాలని దైవాన్ని కోరుతూ భక్తి శ్రద్ధతో పండుగను జరుపుకున్నారు. గిరిజన యువతులు తొమ్మిది రోజులు అత్యంత నిష్టంగా ఉపవాసాలు చేసి, ఆకుకూరలు, సజ్జల రొట్టెలతో ఒకే పూట ఆహారం తీసుకుంటూ పూజలు చేస్తూ గోధుమలు బుట్టలో పోసి తొమ్మిది రోజులపాటు ఆటపాటలతో నీళ్లు పోసి పెంచిన తీజ్ మొక్కల బుట్టలను సమీపం లోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో తండావాసులు రామచందర్ నాయక్, బానోత్ తేజ నాయక్, బిక్షం, రవి, నెహ్రూ, సంతోష్, రాములు, రమేష్, వెంకన్న, సుధాకర్, ఆగ, రాజేందర్, పద్మ, అనుష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గండ్ర సత్తన్నపై అభిమానంతో తన నెత్తుటితో చిత్రపటాన్ని రూపొందించి అందజేసిన భూపాలపల్లి యువజన కాంగ్రెస్ నాయకుడు బుర్ర శివరామ్ గౌడ్

అంతర్జాతీయ
యూత్ స్పోర్ట్స్‌కు ఉదయ్

అభినందించిన ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్, నర్సంపేట : గోవాలో జరిగిన జాతీయ స్థాయి యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ గేమ్ ఛాంపియన్ పోటీల్లో నర్సంపేట మండలం ఇప్పల్ తండాకు చెందిన గిరిజన విద్యార్థి దారావత్ ఉదయ్ అంతర్జాతీయ స్థాయి లాంగ్ జంప్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి కాంపెల్లి విజేందర్ రెడ్డి అభినందించారు. సెప్టెంబర్ 1 నుండి 6 వరకు జరిగే ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్ నేపాల్ దేశంలోని పోకారా పట్ట ణంలో ఇండియా తరపున పాల్గొనబోతున్న ఉదయ్ కు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

ఉదయ్ ని అభినందిస్తున్న ఎమ్మెల్యే దొంతి

సమావేశంలో మాట్లాడుతున్న మొలుగూరి భిక్షపతి

రేవూరితోనే పరకాల అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ పరకాలను అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే అభినందనీయుడని కొనియాడారు. అనంతరం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరకాల రూరల్ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పాడి కల్పనదేవి, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, మాజీ ఎంపీపీ సుకన్య వెంకటేశ్వర్లు, పూజారి సాంబయ్య, కౌన్సిలర్ మడికొండ సంపత్, శ్రీశైలం, డా. మడికొండ శ్రీను, ఎండి రంజాన్ అలీ, ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, ఉపాధ్య క్షులు ఒంటేరు శ్రావణ్, మాజీ ఎంపీటీసీ రవి, మాజీ సర్పంచ్ రఘు నారాయణ, ఇనుగల రమేష్, దుబాసి వెంకటస్వామి పాల్గొన్నారు.

ఎకో మిత్రపై 'వికాస్' లో అవగాహన

పర్యావరణ హితాన్ని కోరుతూ చెట్టుకు రాఖీ కట్టిన విద్యార్థులు

అక్షర దర్బార్,తొర్రూరు : డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో మంగళవారం ఎకో మిత్రపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎకో మిత్రపై అవగాహన కల్పించడానికి పర్యావరణ ప్రేమికులు దారం కుమార స్వామి పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరించారు. ప్లాస్టిక్ బాటిల్లు, కవర్లు వినియోగించరాదని, అలాగే ప్లాస్టిక్ బాటిల్లను ఎలా వాడుకోవాలో వాటికి సంబంధించిన ఫోటోలను విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించారు. అనంతరం చెట్టుకి రాఖీ కట్టే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ప్లాస్టిక్ ప్రస్తుతం ఒక భయంకరమైన వస్తువుగా తయారైందని, దాని వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. అనంతరం కుమార స్వామిని సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు వేణుమాధవ్, నాగరాజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేప చెట్టుకు రాఖి కడుతున్న విద్యార్థులు

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

అక్షర దర్బార్,భూపాలపల్లి: జిల్లాలోని దివ్యాంగుల విద్యార్థుల కోసం 2024- 25 విద్యా సంవత్సరానికి ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య తెలిపారు. టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ పథకంలో భాగంగా నేషనల్ స్కాలర్షిప్ ల కోసం www.depwd.gov.in ఆన్ లైన్ పోర్టల్ https://schoola-rahip gov.in లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 8886339996 కాల్ చేసి తెలుసుకోగలరని కోరారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

కోటంచ ఆలయ అభివృద్ధికి రూ.12 కోట్లు..

- పాండవుల గుట్టపై ప్రత్యేక దృష్టి సారిస్తాం..
- మంత్రి జూపల్లి కృష్ణారావు

శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

అక్షర దర్బార్,రేగొండ: రాష్ట్రంలోని దేవాలయాలను, పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం ఆయన జిల్లా పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి మండలంలోని కొడవటంచ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని, తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర,పాండవుల గుట్టలను సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక అద్భుతమైన కట్టడాలు, కళారూపాలు, సాంస్కృతిక సంపద శిల్పకళ ఉందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం వసతి గృహాలతో పాటు, హరిత హోటల్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.

భూపాలపల్లి జిల్లాలో అనేక టూరిజం ప్రాంతాలు,దేవాలయాలు ఎంతో చరిత్ర కలిగిన పాండవుల గుట్టలు ఉన్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టి సారించి నిధులు కేటాయించాలని కోరారు. తన పార్లమెంట్ నిధులు కూడా వీటి అభివృద్ధి కోసం కేటాయిస్తానని తెలిపారు.

పాండవుల గుట్టపై ప్రత్యేక దృష్టి.

మంత్రి జూపల్లి కృష్ణారావు సత్యనారాయణ రావు, ఎంపీ కడియం కావ్యతో కలిసి తిరుమలగిరి గ్రామంలోని బుగులోని జాతర,పాండవుల గుట్టను సందర్శించారు. పాండవుల గుట్టలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి పాండవుల గుట్ట వద్ద ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ, ఏవీని తిలకించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశ నలుమూలల నుండి పర్యాటకులను ఆకర్షించే విధంగా పాండవుల గుట్టలపై అనేక కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ అయితే ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లికి జ్ఞాపిక అందజేత

అక్షర దర్బార్, రేగొండ: జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో గల పాండవుల గుట్టకు రాగా తిరుమలగిరి కాంగ్రెస్ నాయకులు మంత్రికి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గంగుల రమణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, మాజీ ఎంపిటిసి గంట గోపాల్, పిఏసిఎస్ డైరెక్టర్ చల్లగురుగుల సుదర్శన్, రొంటాల రఘుపతి, సుంకరి బుచ్చయ్య, ఆకుతోట తిరుపతి, కుక్కల విష్ణు పాల్గొన్నారు.

మంత్రికి జ్ఞాపికను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పరకాలలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

పలుచోట్ల స్వీట్లు, పండ్లు పంపిణీ

అక్షర దర్బార్ సంగెం : ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు సంగెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజుకుమార్, మండల సీనియర్ నాయకులు కందకట్ల నరహరి, పులి సాంబయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్, ఆగపాటి రామకృష్ణ, మాజీ సర్పంచులు బొల్ల బోయిన కిషోర్ యాదవ్, కావటి వెంకటయ్య, కోతి సాంబయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు...

భూపాలపల్లిలో రాజీవ్ గాంధీ విగ్రహం ముందు కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రాజీవ్ గాంధీ సేవలు మరువలేని

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోపుల శ్రీనివాస్ రెడ్డి

దుగ్గొండి అక్షర దర్బార్: భారతదేశానికి గాంధీ కుటుంబం చేసిన సేవలు మరువలేని అని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి గారు మంగళవారం దుగ్గొండి మండలం గిర్నిబావిలోని పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథి హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమం లో దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు గిర్నీబావి గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి వెంకటేశ్వర్లు పొనకల్ మాజీ సర్పంచ్ కొత్తకొండ చెంద్రమౌళి ఆవుల నర్సింహారెడ్డి చలపర్తి అధ్యక్షులు నల్ల యాదవరెడ్డి బ్లాక్ యూత్ అధ్యక్షులు బొమ్మనేని భరత్ రెడ్డి బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ దుగ్గొండి మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవివర్మ ,సుకినే నాగరాజు ప్రశాంత్, బోగి సాంబయ్య మునికుంట్ల రమేష్,మునికుంట్ల నాగరాజు,ముసుకుంట్ల మల్లేష్ నాయకులు పాల్గొన్నారు.

నర్సంపేట డివిజన్ లో..

నర్సంపేట, అక్షర దర్బార్: నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల్లో స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. అనేక సంక్షేమాలు తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నేటికీ పేరు ప్రఖ్యాతలు పొందుతున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, iమాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు నాడెం నాగేశ్వర్లు, మోటం రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, వజినపెల్లి శారదా, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, భూపాలపల్లి: మన దేశ ప్రధానిగా స్వర్గీయ రాజీవ్ గాంధీ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిన ఘనత రాజీవ్ గాంధీ గారిదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దేవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. కంప్యూటర్లు, సెల్ ఫోన్లు, టెలికాం, ఐటీ రంగాలల్లో మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత, దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

సాంకేతికతకు ఆద్యుడు రాజీవ్ గాంధీ.

దూదిపాల బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, పరకాల : నేడు భారతదేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికతకు ఆద్యుడు రాజీవ్ గాంధీ అని శాయంపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వైనాల కుమారస్వామి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, చిందం రవి, హైదర్, మారేపల్లి రవీందర్, రఫీ, మార్కండేయ, ప్రపంచ రెడ్డి, రాజు, కటయ్య, వీరన్న, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.